వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ
# మనం
TELUGU DAILY
తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com



విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి
వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభ మనం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
ఆర్సి ఇంచార్జీలు, సీసి ఇంఛార్జిలు మరియు మండల
విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 75 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | సోమవారం 03-08-2026

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి

## బోనాలను గతంలో పట్టించుకోలేదు



- కేసీఆర్ వల్లే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా: కేటీఆర్
- సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేటీఆర్
- గత ప్రభుత్వాలు బోనాలను గుర్తించలేదని విమర్శ
- కేసీఆర్ పాలనలోనే బోనాలకు రాష్ట్ర పండుగ హోదా వచ్చిందన్న మాజీ మంత్రి
- వర్షాలు బాగా పడి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు వెల్లడి

నేడు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఘనంగా - మిగతా 2 లో

## లష్కర్ బోనాలు ప్రారంభం



- ★ఉజ్జయిని మహంకాళి ఆలయానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- ★ప్రభుత్వం తరపున తొలి బోనం, పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం
- ★భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు.. 1500 మందితో భారీ బందోబస్త్
- ★బోనాల జాతర సందర్భంగా 4వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ - మిగతా 2 లో

- మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు
- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్
- ప్రభుత్వం తరపున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ
- ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క
- అంగరంగ వైభవంగా జరుగుతున్న లష్కర్ బోనాల జాతర



2లో

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం
# యువతకు ప్రధాని మోదీ పిలుపు

- వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు ఆరోగ్యవంతమైన యువత అవసరమని స్పష్టీకరణ
- దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని



2లో

దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్

## కోర్టు తీర్పుతో ఎదురుదెబ్బ

కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ రాజీనామా



- కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ ఎం.కె.ప్రాణేశ్ రాజీనామా
- 2021 ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు
- రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి శాంతేగౌడ విజయం
- నామినేటెడ్ సభ్యుల ఓట్లపై వివాదంతో మారిన ఫలితం
- పరిషత్ వైస్-ఛైర్మన్ పదవికి కూడా ప్రాణేష్ రాజీనామా


కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులో చుక్కెదురు - మిగతా 2 లో

## కొలీజియంలో మళ్లీ అపారదర్శకత

- అనర్హుల నియామకాలకు దారితీస్తుంది: జస్టిస్ భుయాన్ హెచ్చరిక
- జడ్జీల నియామకాలపై సుప్రీంకోర్టు కొలీజియం తీరును ప్రశ్నించిన జస్టిస్ ఉజ్జల్ భుయాన్
- సిఫార్సులకు కారణాలు చెప్పకపోవడం పారదర్శకతకు విఘాతమని వ్యాఖ్య
- దీనివల్ల సమర్థులైన న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన
- రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసేవారు వ్యవస్థలోకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిక

న్యాయమూర్తుల నియామకాలు, బదిలీలు చేసే కొలీజియం వ్యవస్థలో మళ్లీ అపారదర్శకత పెరుగుతోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాలకు సంబంధించిన సిఫార్సుల్లో సరైన కారణాలను వెల్లడించకపోవడం.. ప్రతిభావంతులైన న్యాయమూర్తులకు అన్యాయం చేయడమే కాకుండా, అనర్హులు, రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు వ్యవస్థలోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం న్యూఢిల్లీలో 'విధి సెంటర్ ఫర్ లీగల్ పాలసీ'కి చెందిన జల్ది (జీూూాణ×) కార్యక్రమం ఆధ్వర్యంలో రూపొందించిన - మిగతా 2 లో

## ఇంటింటికీ టీడీపీ: ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు



- ప్రభుత్వంపై విశ్వాసానికి నిదర్శనమన్న లోకేశ్
- ఏపీలో ఇంటింటికీ టీడీపీ
- 7 రోజుల్లో 17.61 లక్షల కుటుంబాలను కలిసిన కూటమి శ్రేణులు
- ఆదివారం సెలవు రోజైనా 3 లక్షలకు పైగా గృహాలను సందర్శించిన నేతలు
- టెలీకాన్ఫరెన్స్ ద్వారా పురోగతిని సమీక్షించిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- టెక్నాలజీతో కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్‌లో అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'ఇంటింటికీ టీడీపీ -- 2 ఏళ్ల - మిగతా 2 లో

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?



- రాష్ట్రంలో అరాచక పాలన పరాకాష్ఠకు చేరిందని జగన్ విమర్శ
- ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారని ఆగ్రహం
- సీదిరి అప్పలరాజు, ముస్తఫాలపై అక్రమ కేసులు బనాయించారని ధ్వజం
- ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే దాడులు, అరెస్టులని విమర్శ
- ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసిన జగన్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష - మిగతా 2 లో

# అదనపు పన్నుల వాటా కేటాయింపు
# కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

- ఏపీకి కేంద్రం నుంచి రూ.4,597 కోట్ల అదనపు పన్నుల వాటా విడుదల
- నిధులు కేటాయించినందుకు ప్రధానికి, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు
- సాధారణ తేదీ కంటే ముందుగానే నిధులు విడుదల చేయడంపై హర్షం
- ఈ సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని వెల్లడి
- కేంద్ర సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతో దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు




2లో

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు పన్నుల వాటాను విడుదల చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా

## యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్


- ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్లు ప్రకటించిన ట్రంప్
- ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు
- హార్ముజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు
- ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి
- అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక



ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్లు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి - మిగతా 2 లో

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం.. రెస్టారెంట్‌లో తెగబడిన దుండగుడు

- ★అమెరికాలోని ఇదాహోలో ఘటన
- ★దుండగుడి కాల్పుల్లో ముగ్గురి మృతి
- ★మరో ఇద్దరికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- ★నిందితుడు కూడా మృతి చెందినట్లు పోలీసుల వెల్లడి



అమెరికాలో మరోసారి తుపాకి గర్జించింది. వాయవ్య రాష్ట్రమైన ఇదాహోలో శనివారం జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ట్విన్ ఫాల్స్ నగరంలోని ప్రముఖ 'ఇన్-ఎన్-అవుట్' - మిగతా 2 లో

మనం TELUGU DAILY RNI/APTEL/26/A3829 Gmail: prabhamanam@gmail.com



## అదనపు పన్నుల వాటా కేటాయింపు.. కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

మొదటిపేజీ తరువాయి – సీతారామన్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో అందిన ఈ ఆర్థిక చేయూత రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్రం నుంచి రాష్ట్రాలకు పన్నుల వాటా విడుదల అవుతుంది. అయితే, ఈసారి గడువుకు ముందే ఏపీకి అదనంగా రూ.4,597 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "అదనపు పన్నుల వాటాను కేటాయించినందుకు ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు. కేంద్రం విడుదల చేసిన ఈ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. ఈ సహకారం రాష్ట్ర పురోగతికి గొప్పగా దోహదపడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రం నుంచి అందిన ఈ అదనపు నిధులు, రాష్ట్రంలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు ఊతమిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## బోనాలను గతంలో పట్టించుకోలేదు

మొదటిపేజీ తరువాయి – జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, బోనాలు కులాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ అని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో బోనాల పండుగను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్ర పండుగగా గుర్తించలేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తుచేశారు. అమ్మవారి ఆశీస్సులతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గుడికి రూ.25 కోట్లు కేటాయించి, పండుగలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో పచ్చగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు కేటీఆర్ చెప్పారు. రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి – తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.ద


## యుద్ధానికి బ్రేక్.. ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్

మొదటిపేజీ తరువాయి – మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హర్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు. గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

## కోర్టు తీర్పుతో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి – వైస్-ఛైర్మన్ ఎం.కె.ప్రాణేష్ తన ఎమ్మెల్సీ పదవికి, వైస్-ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. 2021లో జరిగిన ఎన్నికను కర్ణాటక హైకోర్టు రద్దు చేయడంతో పాటు, సుప్రీంకోర్టులోనూ ఊరట లభించకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. 2021లో చిక్కమగళూరు స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ప్రాణేష్ కేవలం 6 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రి శాంతేగౌడపై గెలిచినట్లు ప్రకటించారు. అయితే, స్థానిక సంస్థల్లోని నామినేటెడ్ సభ్యులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు లేదని, వారి ఓట్లను పరిగణనలోకి తీసుకోవడం చెల్లదని గాయత్రి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, గాయత్రి వాదనతో ఏకీభవించింది. నామినేటెడ్ సభ్యులు వేసిన 12 ఓట్లను మినహాయించి, మిగిలిన ఓట్లను తిరిగి లెక్కించాలని ఆదేశించింది. రీకౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గాయత్రికి 1,183 ఓట్లు, ప్రాణేష్‌కు 1,174 ఓట్లు వచ్చాయి. దీంతో గాయత్రి శాంతేగౌడ 9 ఓట్ల తేడాతో గెలిచినట్లు హైకోర్టు జులై 31న తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ప్రాణేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అక్కడ కూడా ఆయన అప్పీల్‌ను ధర్మాసనం కొట్టివేసింది. దీంతో న్యాయపరంగా అన్ని దారులు మూసుకుపోవడంతో, పదవి నుంచి తొలగింపు అవమానాన్ని తప్పించుకునేందుకు ఆయన శనివారం విధాన పరిషత్ ఛైర్మన్ బసవరాజ్ హొరట్టికి తన రాజీనామా లేఖను సమర్పించారు. వ్యక్తిగత కారణాలు, పార్టీ బాధ్యతలపై దృష్టి పెట్టేందుకే రాజీనామా చేస్తున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ తీర్పుతో, మిగిలిన ఒకటిన్నర సంవత్సరాల కాలానికి గాయత్రి శాంతేగౌడ ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టనున్నారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం.. రెస్టారెంట్‌లో తెగబడిన దుండగుడు



మొదటిపేజీ తరువాయి – ంస్టారెంట్ ప్రాంతంలో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం, శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రెస్టారెంట్ లోపల కాల్పులు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారుఈ ఘటనపై ట్విన్ ఫాల్స్ పోలీస్ చీఫ్ మాథ్యూ హిక్స్ శనివారం రాత్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరణాలు సంభవించాయని ధ్రువీకరించిన ఆయన, గాయపడిన పలువురిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాల్పులకు తెగబడిన అనుమానిత దుండగుడు కూడా మరణించినట్లు హిక్స్ ప్రకటించారు. అయితే, నిందితుడు ఎలా చనిపోయాడనే వివరాలు వెల్లడించలేదు. "మేము నిందితుడి గుర్తింపు, దాడి వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ఆయన వివరించారు. కాల్పుల సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని వంతెన సహా పలు రోడ్లను మూసివేసి, ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి ఘటనే సియాటిల్‌లో జరిగింది. ఓ ఫుడ్ ఫెస్టివల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు.

# ఇంటింటికీ టీడీపీ: ఏడు రోజుల్లో 17.61 లక్షల ఇళ్లకు

మొదటిపేజీ తరువాయి – నమ్మకం, అభివృద్ధి--సంక్షేమం' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. ఏడో రోజైన ఆదివారం కూడా ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఏడు రోజుల్లో కూటమి శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 17,61,197 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏ మాత్రం విరామం తీసుకోకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడో రోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3,01,197 ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా, గత రెండేళ్లలో ప్రభుత్వం రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన ప్రయోజనాలను గణాంకాలతో సహా తెలియజేశారు. ఈ కార్యక్రమ పురోగతిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సెలవు రోజు కూడా కష్టపడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. మరోవైపు, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేస్తున్నారు. ఆదివారం కూడా విశేష ఉత్సాహంతో పాల్గొనడం, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తుంటే ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందని లోకేశ్ అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరుకుని ప్రభుత్వ పనితీరును వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఈ కార్యక్రమం నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?

మొదటిపేజీ తరువాయి – సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. ఆలూరు బీసీ ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన తీరుపై జగన్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. "ప్రజలెన్నుకున్న ఎమ్మెల్యే విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా? అర్ధరాత్రి 2:45 గంటలకు వందలాది పోలీసులతో ఇంటిపై దాడి చేసి, తలుపులు బద్దలుకొట్టి అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?" అని జగన్ నిలదీశారు. చిప్పగిరి మండలం నేమకల్లులో టీడీపీ శ్రేణులు తమ పార్టీ నాయకుడి ఇంటిపై దాడి చేయగా, ప్రాణభయంతో ఆ కార్యకర్త ఎమ్మెల్యేకు ఫోన్ చేశాడని జగన్ వివరించారు. బాధితుడికి అండగా నిలబడటానికి వెళ్లిన ఎమ్మెల్యేపైనే టీడీపీ వారు రాళ్లతో దాడి చేశారని, ఈ ఘటనలో ఆయన సోదరుడు గాయపడ్డాడని తెలిపారు. వాస్తవానికి దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాల్సింది పోయి, బాధితుడైన ఎమ్మెల్యేపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. అర్ధరాత్రి పోలీసులు జరిపిన దౌర్జన్యం బయటకు రాకూడదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంట్లోని సీసీటీవీ హార్డ్‌డిస్కలను తీసుకెళ్లారని, సాక్ష్యాలను కాపాడాల్సిన పోలీసులతోనే సాక్ష్యాలను మాయం చేయిస్తున్నారని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే తరహా రాజకీయ కక్ష సాధింపు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోందని జగన్ విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మహ్మద్ ముస్తఫా, ఆయన కుమారుడిపై కూడా వ్యాపార వివాదాన్ని అడ్డుపెట్టుకుని కిడ్నాప్ కేసు బనాయించారని, పోలీసులకు అప్పగించిన వ్యక్తిని కిడ్నాప్ చేశారని కేసు పెట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ అక్రమ అరెస్టులు, దాడులకు పాల్పడుతున్నారని జగన్ అన్నారు. డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని, విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.9,500 కోట్ల విద్యా, వసతి దీవెన బకాయిలు, నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేల భృతి హామీ ఏమైందని నిలదీశారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ప్రభుత్వం దౌర్జన్యాలకు పాల్పడుతోందన్నారు. "అధికారం, పోలీసు బలం శాశ్వతం కాదు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అర్ధరాత్రి అరెస్టులు చేసినా వైసీపీ వెనక్కి తగ్గదు. బాధితులకు అండగా నిలుస్తూ అరాచక పాలనపై పోరాటం కొనసాగిస్తాం" అని జగన్ స్పష్టం చేశారు.

# వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి

మొదటిపేజీ తరువాయి – బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. జై మహంకాళి నినాదాలతో సికింద్రాబాద్ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవాదాయ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. జాతరలో భాగంగా ఆదివారం అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పిస్తుండగా, సోమవారం ఉదయం భవిష్యవాణి వినిపించే రంగం కార్యక్రమం జరగనుంది. ఆ తర్వాత ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.

**పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం.. యువతకు ప్రధాని మోదీ పిలుపు

మొదటిపేజీ తరువాయి – రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు. నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# కొలీజియంలో మళ్లీ అపారదర్శకత

మొదటిపేజీ తరువాయి – 'జ్యుడీషియల్ ట్రాన్స్‌పరెన్సీ ఇండెక్స్' నివేదిక ఆవిష్కరణ సభలో జస్టిస్ భుయాన్ ప్రసంగించారు. ఇటీవల వెలువడిన చివరి మూడు కొలీజియం తీర్మానాల్లో న్యాయమూర్తుల పదోన్నతులకు ఎలాంటి కారణాలూ పేర్కొనలేదని ఆయన గుర్తుచేశారు. "గతంలో కొన్నిసార్లు మొక్కుబడిగా ఉన్నప్పటికీ, కనీసం కొన్ని కారణాలనైనా చెప్పేవారు. కానీ ఇప్పుడు ఆ పద్ధతి కూడా లేకపోవడం పారదర్శకతా సూత్రానికి తిరోగమనమేనా?" అని ఆయన ప్రశ్నించారు. కారణాలు వెల్లడించకపోవడం వల్ల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన న్యాయమూర్తుల సేవలను గుర్తించడంలో విఫలమవుతున్నామని జస్టిస్ భుయాన్ అన్నారు. ఇదే సమయంలో, వ్యవస్థలోకి కొందరు అనర్హులు ప్రవేశించడానికి ఆస్కారం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ హైకోర్టు మాజీ న్యాయమూర్తి విశ్వహిందూ పరిషత్ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను ఆయన ఉదాహరణగా చూపారు. ఆ వ్యాఖ్యలు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, అలాంటి వ్యక్తులు వ్యవస్థలోకి రాకుండా ఉండాలంటే నియామకాలపై బహిరంగ చర్చ జరగాలని, కారణాలు వెల్లడించాలని స్పష్టం చేశారు. సీనియర్ అడ్వకేట్ సౌరభ్ కిర్పాల్ నియామకంపై గతంలో కొలీజియం ఇచ్చిన వివరణాత్మక తీర్మానాన్ని ఆయన ప్రశంసించారు. అయితే, ఆ నియామకం ఇంకా కార్యరూపం దాల్చలేదన్న విషయాన్ని గుర్తుచేస్తూ, అది వేరే చర్చ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అడ్వకేట్లు సౌరభ్ కిర్పాల్, ఆదిత్య సంధి కూడా పారదర్శకతకు మద్దతు తెలిపారు. నిష్పక్షపాత కారణాలను వెల్లడించడం ద్వారా ఏకపక్ష నిర్ణయాలను నిరోధించవచ్చని కిర్పాల్ అన్నారు. కొలీజియం సిఫార్సులను ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచే ప్రభుత్వం కూడా పారదర్శకంగా ఉండాలని సంధి అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం, జవాబుదారీతనం మధ్య సమతుల్యతపై ఎప్పటినుంచో జరుగుతున్న చర్చ నేపథ్యంలో జస్టిస్ భుయాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమకు న్యాయమూర్తులుగా ఎవరు వస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు ఉందని జస్టిస్ భుయాన్ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలగాలంటే పారదర్శకత అత్యంత ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# జెర్సీ మారినా దేశ ఆత్మ మారదు

మొదటిపేజీ తరువాయి – కాషాయ రంగు జెర్సీని ప్రవేశపెట్టడంపై మొదలైన చర్చ రాజకీయ రంగు పులుముకుంది. మాజీ కెప్టెన్ వీరేన్ రస్కీన్హా ఈ నిర్ణయాన్ని ప్రశ్నించారు. తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కూడా దీనిపై స్పందించారు. జెర్సీ మార్పు ఒక్కటే కాదని, చరిత్రను మార్చే ప్రయత్నాలు జరిగినా దేశ యువత తన అభిప్రాయాన్ని ఇప్పటికే స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడిన ఆమె, దేశ ఆత్మను మాత్రం మార్చలేరని అన్నారు. జెర్సీ మార్చినా, విద్యా విధానంలో చరిత్రను తిరగరాయాలని చూసినా ప్రజల ఆలోచనలను మార్చడం సాధ్యం కాదని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. జంతర్‌మంతర్‌లో యువత వ్యక్తం చేసిన అభిప్రాయాలే దేశ స్వరమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటం అహింస, సత్యం అనే విలువలపై నిర్మితమైందని గుర్తుచేశారు. ఆ ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌కు ఎలాంటి పాత్ర లేదని, ఈ విషయాన్ని దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిందని చెప్పారు. సోదరభావం, ఐక్యత, సత్యం, అహింసలోనే దేశ ఆత్మ ఉందని ప్రియాంక స్పష్టం చేశారు. ద్వేషం రెచ్చగొట్టినా, హింసను ప్రోత్సహించినా భారత మూల విలువలను ఎవరూ చెరిపేయలేరని అన్నారు. దేశ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని చెప్పారు. రాజకీయ భావజాలం పేరుతో దేశ స్వభావాన్ని మార్చడం అసాధ్యమని అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ కోసం ప్రకటించిన కొత్త జెర్సీపై భారత హాకీ మాజీ కెప్టెన్ వీరేన్ రస్కీన్హా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత హాకీ అంటే అభిమానులకు ముందుగా గుర్తుకొచ్చేది నీలం జెర్సీయేనని చెప్పారు. తాను ఎన్నో ఏళ్లు దాన్నే ధరించి దేశానికి ప్రాతినిధ్యం వహించానని గుర్తుచేశారు. అభిమానుల మనసుల్లో ఆ రంగుకే ప్రత్యేక స్థానం ఉందని, అలాంటప్పుడు కాషాయ రంగును ఎందుకు ఎంచుకున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. రస్కీన్హా వ్యాఖ్యల తర్వాత హాకీ ఇండియా కొత్త జెర్సీ రూపకల్పన వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించింది. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, విజయానికి ప్రతీకగా ఎంచుకున్నట్లు తెలిపింది. భారత జాతీయ పతాకం, ఉదయించే సూర్యుడి స్ఫూర్తితో ఈ రంగును తీసుకున్నామని పేర్కొంది. అశోక చక్రాన్ని గుర్తు చేసే నేవీ బ్లూ అంచులు, మండల కళారూపాలు, సుదర్శన చక్రం స్ఫూర్తితో రూపొందించిన డిజైన్ భారత సంస్కృతి, ఐక్యత, పురోగతిని

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి – ఇది మరో కీలక పరిణామం. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8 గంటలకు ఇరాన్‌పై దాడులు ప్రారంభించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. "పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ చేసిన దాడి ప్రయత్నానికి ఇది గట్టి సమాధానం" అని సెంట్‌కామ్ పేర్కొంది. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన 24 గంటల్లోపే ఈ దాడులు జరగడం గమనార్హం. అయితే, ఇరాన్ క్షిపణులను తమ వాయు రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని అమెరికా అధికారులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను "చాలా గట్టిగా దెబ్బతీస్తామని" హెచ్చరించారు. అమెరికా దాడుల తీవ్రత, లక్ష్యాల వివరాలను సెంట్‌కామ్ వెల్లడించనప్పటికీ, ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు అక్కడి ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ముఖ్యంగా దక్షిణ ప్రావిన్సులైన హార్మోజ్‌గాన్, ఖుజెస్థాన్‌తో పాటు పర్షియన్ గల్ఫ్‌లోని కొన్ని దీవులపై దాడులు జరిగినట్లు పేర్కొంది. క్వెష్మ్ ద్వీపంలోని నివాస ప్రాంతాలపై దాడులు జరగడంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కొంతకాలంగా ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష దాడులకు విరామం లభించగా, తాజా ఘటనతో సైనిక చర్యలు మళ్లీ తెరపైకి వచ్చాయి. దౌత్యపరమైన ప్రయత్నాలు మరోసారి విఫలమైనట్లు ఈ పరిణామం సూచిస్తోంది. అమెరికా సైన్యం దూకుడు చర్యలకు ప్రతిస్పందనగానే తాము దాడి చేశామని ఇరాన్ గతంలో పేర్కొంది. మరోవైపు, సైనిక దాడులతో పాటు ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేస్తున్నట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. నౌకలను దారి మళ్లించామని, రెండు నౌకలను నిలిపివేశామని, మరో రెండు నౌకలను తనిఖీ చేశామని సెంట్‌కామ్ తెలిపింది. సైనిక, ఆర్థిక, నావికాపరమైన ఒత్తిడి ద్వారా టెహ్రాన్‌ను కట్టడి చేయాలన్న అమెరికా వ్యూహంలో భాగంగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి.

# నేతన్న నేస్తం పేరుతో ప్రచారం కాదు

# నేతన్నలకు న్యాయం చేయండి...!!

- రెండేళ్ల బకాయిలతో కలిపి మూడేళ్లకు రూ.75 వేలు చెల్లించాలి.
- గతంలో మాటలు చెప్పిన టీడీపీ... నేడు అనుబంధ చేనేత కార్మికులను ఎందుకు విస్మరించింది...?
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేసినవారే...
- ఇప్పుడు తమ హామీలను ఎందుకు మరిచారు..?
- బుట్టా రేణుక




**ఎమ్మిగనూరు, ఆగస్టు ,02,ప్రభ మనం:** కూటమి ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేస్తున్న "నూతన నేస్తం" పథకం చేనేత కుటుంబాలకు నిజమైన మేలు చేయాలంటే, గత రెండేళ్లుగా నిలిపివేసిన బకాయిలను కూడా కలిపి ఈ ఏడాది మూడేళ్లకు సంబంధించిన రూ.75 వేల ఆర్థిక సహాయాన్ని ప్రతి అర్హ నేతన్నకు అందించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పథకం పేరు మార్చి ప్రచారం చేసుకోవడం వల్ల చేనేత కుటుంబాల కష్టాలు తీరవని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించినప్పుడే ప్రభుత్వానికి చేనేతపై చిత్తశుద్ధి ఉందని ప్రజలు నమ్ముతారని శ్రీమతి బుట్టా రేణుక గారు అన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఒక్క సంవత్సరం కూడా విరామం లేకుండా వరుసగా ఐదు సంవత్సరాలు "నేతన్న నేస్తం" పథకాన్ని అమలు చేసి చేనేత కుటుంబాలకు అండగా నిలిచిందని శ్రీమతి బుట్టా రేణుక గారు గుర్తు చేశారు.బి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేతన్నలతో పాటు చేనేత అనుబంధ వృత్తులపై ఆధారపడిన కార్మికులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయాలని పెద్ద ఎత్తున విమర్శలు చేసిన టీడీపీ నాయకులు, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. అప్పుడు చేసిన విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనా.....? లేక అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను గాలికి వదిలేశారా.....? అని శ్రీమతి బుట్టా రేణుక గారు నిలదీశారు. చేనేత రంగంలో నేతన్నలతో పాటు రంగులు వేయడం, దారాల తయారీ, నూలు చుట్టడం, ఇతర అనుబంధ పనులపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, వారిని పథకం పరిధిలోకి తీసుకురాకపోవడం అన్యాయమని శ్రీమతి బుట్టా రేణుక గారు పేర్కొన్నారు. నేతన్నల పేరుతో ప్రచారం చేసుకోవడం కాదు... వారికి రావాల్సిన హక్కులను అందించడం ప్రభుత్వ బాధ్యత. గత రెండేళ్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, మూడేళ్లకు సంబంధించిన రూ.75 వేల మొత్తాన్ని ఒక్కో అర్హత కలిగిన నేతన్నకు చెల్లించడంతో పాటు, చేనేత అనుబంధ వర్గాలందరికీ "నూతన నేస్తం" పథకాన్ని విస్తరించాలని శ్రీమతి బుట్టా రేణుక గారు డిమాండ్ చేశారు.చేనేత కార్మికుల పట్ల నిజమైన నిబద్ధత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పాలనలోనే కనిపించిందని, సంక్షేమాన్ని రాజకీయ ప్రచారంగా కాకుండా ప్రజల హక్కుగా భావించి అమలు చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదేనని శ్రీమతి బుట్టా రేణుక గారు పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టే ప్రకటనలు కాదు... నేతన్నలకు పూర్తి న్యాయం చేసే నిర్ణయాలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని శ్రీమతి బుట్టా రేణుక గారు కోరారు.

# ఆలూరు ఎమ్మెల్యే భూషినే విరూపాక్షిపై కక్షసాధింపు

- పరాకాష్టను వెంటనే విడుదల చేయాలి
- వైకాపా పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక
- మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం.






**చిప్పగిరి, ఆగస్టు,02,ప్రభ మనం:** ఆలూరు ఎమ్మెల్యే భూషినే విరూపాక్షి గారిపై కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతోనే ఎమ్మెల్యే గారిని లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయించి, తెల్లవారుజామున ఉగ్రవాదిని అరెస్ట్ చేసినట్లుగా నివాసంపై దాడి చేసి అదుపులోకి తీసుకెళ్లడం రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలనకు నిదర్శనమని ఆమె మండిపడ్డారు. చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడి చేస్తున్నారన్న సమాచారం అందడంతో తక్షణమే అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే భూషినే విరూపాక్షి గారిపైనే దాడికి యత్నించి, ఆయన సోదరుడి చేయి విరగ్గొట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా, బాధితులనే నిందితులుగా మార్చి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిప్పగిరి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, ఎలాంటి ఆధారాలు లేకుండానే రాత్రికి రాత్రే కల్పిత కేసులు సృష్టించి ఎమ్మెల్యే భూషినే విరూపాక్షి గారితో పాటు దాదాపు 20 మంది నాయకులపై కేసులు నమోదు చేసి, తెల్లవారుజామున ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో చట్టం తన పని తాను చేయడం లేదని, అధికార పార్టీ చెప్పిందే చట్టంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రజల కోసం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కేందుకు అక్రమ కేసులు, అరెస్టులను ఆయుధాలుగా మార్చుకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఎమ్మెల్యే భూషినే విరూపాక్షి గారితో పాటు అరెస్టు చేసిన వారందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, దాడికి పాల్పడిన అసలు నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "నేడు మీరు అధికార దుర్వినియోగంతో అమలు చేస్తున్న కక్షసాధింపు రాజకీయాలే రేపు మీకు ఆదర్శంగా మారుతాయి. అధికారాలు శాశ్వతం కావు.. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలు. కాబట్టి కూటమి ప్రభుత్వం తన నిరంకుశ వైఖరిని వెంటనే విరమించుకోవాలి" అని బుట్టా రేణుక హెచ్చరించారు.

# రైతుల హక్కుల పరిరక్షణే కూటమి

ప్రభుత్వ ధ్యేయం ఎన్. రమాకాంత్ రెడ్డి

సంక్షేమం,,అభివృద్ధితో రాష్ట్రం పురోగతి...జి. ఈరన్న





**పెద్దకడబూరు,ఆగస్టు,02,ప్రభ మనం:** మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామంలో వీఆర్వో,బి.శ్రీనివాసులుఆధ్వర్యంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి,రాష్ట్ర టీడీపీ రైతు అధికార ప్రతినిధి ఎన్.రమాకాంత్ రెడ్డి, టిడిపి మాజీ మండల కన్వీనర్ జి. ఈరన్న, ముఖ్య అతిథితులుగా పాల్గొని రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్.రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల హక్కులకు భంగం కలిగించే ల్యాండ్ టైటిలింగ్ చట్టంలోని నిబంధనలను సవరించి, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తోందన్నారు. రైతుల భూ హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

అనంతరం నిర్వహించిన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మండల టీడీపీ కన్వీనర్ జి. ఈరన్న మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం--2, ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు సిలెండర్లు,శ్రీ శక్తి, పల్లె పండుగ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందన్నారు. చిన్నతుంభళం, నుండి మాధవరం సర్కిల్ రహదారి నిర్మాణంతో పాటు గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కూటమికి ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిన్నతుంభళం సింగల్ విండో అధ్యక్షుడు, కందనాతి నరసప్ప, టిడిపి సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎం.ఈరన్న,సిద్దప్పధని, సాగునీటి సంఘాల మెంబర్ చాకలి చిన్న నారాయణ, టిడిపిమండల ఆర్గనైజేషన్ సెక్రెటరీ పూజారి చిన్న ఈరన్న, చంద్రశేఖర్, కాలువ గడ్డ నరసింహులు, డీలర్ నాగప్ప, ఎం. రవి ఎం. శివ,బద్రి, అధిక సంఖ్యలో రైతులు పెద్దకడబూరు మండల టిడిపి నాయకులు తదితరులూ,పాల్గొన్నారు.

# దళిత కుటుంబాలపై దాడి

వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షిని ఎమ్మెల్యే పదవి నుండి తొలగించి జిల్లా బహిష్కరణ చేయాలి...!!

బొగ్గుల నరసన్న కర్నూల్ పార్లమెంట్ ౹ాష సెల్ అధికార ప్రతినిధి



**పెద్దకడుబూరు, ఆగస్టు,02,ప్రభ మనం:** నిన్న రాత్రి ఆలూరు నియోజకవర్గం లో నెమకల్- సంగాలు జంట గ్రామాల్లో కి దాదాపు వందమందితో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రజలు భయభ్రాంతులను గురి చేస్తూ దళితలు నివాసముంటున్న నాగరాజు, సుచిత్ర ఇంట్లో చొరబడి మొత్తం ధ్వంసం చేయడం జరిగింది అడ్డం వచ్చిన దళిత మహిళలని చూడకుండా ఆమె ఒంటిపై ఉన్న వస్త్రం చింపడం ఎంతవరకు న్యాయం దాడిలో పాలుపంచుకున్న బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇలాంటివారు ప్రజాప్రతినిధులుగా కొనసాగే హక్కు లేదని ముఖ్యమంత్రి గవర్నర్ జోక్యం చేసుకొని ఎమ్మెల్యే పదవి నుంచి భర్తరాఫ్ చేయాలని కోరడమైనది...

# ఎమ్మెల్యే పై అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదు

వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి



**తుగ్గలి ఆగస్టు 2( ప్రభ మనం న్యూస్):**ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరూపాక్షి పై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం సరికాదని వైఎస్సార్సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే విరుపాక్షిపై అక్రమంగా కేసులు పెట్టడంతో తాము చిప్పగిరికు వెళ్లి ఎమ్మెల్యే విరుపాక్షకు వైసీపీ శ్రేణులు సంఘీభావం తెలియజేసినట్లు తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేశారని, గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే విరూపాక్షి పై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులు నమోదు చేశారని ఆయన ఆరోపించారు.వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.రాజకీయ వేధింపులకు పాల్పడకుండా ప్రభుత్వం,పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకుని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీలు మల్లికార్జున రెడ్డి,ఎర్ర నాగప్ప, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రగుడి రామచంద్రారెడ్డి, మేధావుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి, పెండేకల్ కారం భాస్కర్ రెడ్డి,మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి,టీఎండి హుస్సేన్, చాంద్ బాషా,ఎంపీపీ గౌరవ సలహాదారులు హనుమంతు,ఉప్పర్ల పల్లె ప్రభాకర్ రెడ్డి,నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి,గుంత రఘు,భీమ నాయక్ తదితర మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**మంత్రాలయం , ఆగస్టు 2,మనం న్యూస్ ;** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నేహళ్లి గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో ఆదోని ఆర్డీవో జే. అరుణాదేవి మంత్రాలయం తాసిల్దార్ రమాదేవి కొత్త మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే వీఆర్వో లేక మా దృష్టి గాని తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు.

# ప్రజల రెండేళ్ల నమ్మకం గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం :జానకి రామిరెడ్డి




**తుగ్గలి,ఆగస్టు,02:( ప్రభ మనం న్యూస్ :**మండల పరిధిలోని బొల్లవానిపల్లె గ్రామంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మండల పరిధిలోని బొల్లావానిపల్లి గ్రామంలో జానకి రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామం లోని ప్రజలకు తల్లికి వందనం, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే, ప్రతి ఒక్క విద్యార్థికి ఏడాదికి, 15000. ఆర్థిక సహాయం, దీపం పథకం, ప్రతి ఆర్హత కలిగిన. కుటుంబానికి. ఏడాదికి,3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహాశక్తి మహిళ, ఉచిత బస్సు ప్రయాణం శ్రీ శక్తి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం,అన్నదాత సుఖీభవ రైతులకు పెట్టుబడి సహాయంగా ఏడాదికి, 20000 ఆర్థిక సాయం,ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సామాజిక భద్రత అవ్వ తాతలకు పింఛన్ మొత్తాన్ని,3000 నుంచి,4000, పెంపు దివ్యాంగులకు ప్రతినెల 6000 చొప్పున పింఛన్ సాయం ప్రతినెల 1వ తేదీన,నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ,ఇంటింటికి తాగునీరు మౌలిక వసతులు,రాష్ట్రంలోనే, ప్రతి ఇంటికి,సురక్షిత, కొళాయి కలెక్షన్ ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నాయకుల ముందుకు సాగుతున్నారు.ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియపరుస్తూ ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రచారం పత్రమును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న జానకి రామి రెడ్డి ప్రజలందరికి అండగా ఉంటానని కూటమి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించాడు.ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట్రాముడు, చక్రపాణి, చంద్ర,రాము,నాగార్జున,కొమ్ము వెంకటేష్,తిరుపల్, గుండమయ్య,నాగేష్, ఆర్ మోహన్ రెడ్డి,డి సుదర్సన్ రెడ్డి,కే వెంకట రెడ్డి,ఆర్ వేణుగోపాల్ రెడ్డి,ఆర్ హనుమంతురెడ్డి, ఉప్పర్లపల్లి సొసైటీ చైర్మన్ అప్పా వేణు,కృష్ణ, మనోహర్,ఎం.వెంకటేశ్వర రెడ్డి,ఎం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం జలం సేకరణకు మహనందికి వెళ్లిన భజన బృందం



**తుగ్గలి,ఆగస్టు 2 ప్రభ మనం న్యూస్:** వర్షం కోసం తుగ్గలి శ్రీలక్ష్మీ చెన్నకేశవ భజన మండలి బృందం తో పాటు గ్రామ ప్రజలు అందరూ కలిసి మహానంది క్షేత్రానికి వెళ్లి అక్కడ పవిత్రమైన జలము తీసుకుని వచ్చి మంగళవారం తుగ్గలిలోని శివాలయంలో కుంబాభి షేకం రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలన్నీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి భజన మండలి అలాగే గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు ఆధ్వర్య లో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో భజన గురువు హార్మోనిస్టు వెంకటేష్,షేక్షావలి హరిచంద్ర ఎర్రి స్వామి పరమేష్ రెడ్డి బేతంచర్ల వెంకట్ రాముడు కారుమంచి రంగన్న బల్జి నాగేంద్ర ముక్కెళ్ల నాగప్ప ధనుంజయ స్వామి చాగంటి నాగరాజ్ గుడిపాటి పెద్దన్న ఈడిగ నాగేంద్ర తలారి ఆంజనేయులు మునిస్వామి రంగనాయకులు బ్యాంకు శీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఎంపికలో చారిత్రక తప్పిదం



పురాతన పార్టీగా పేరున్న కాంగ్రెస్ దేశంలోని మూడు రాష్ట్రాల్లో మాత్రమే సొంతంగా అధికారంలో ఉన్నది. వాటిలో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక ఒకటైతే, అతికష్టం మీద అధికారంలోకి వచ్చిన తెలంగాణ రెండవది. పద్నాలుగేండ్ల పాటు ఉద్యమాన్ని నడిపించి, మరో పదేండ్లు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. కానీ, ఆ పార్టీ అధిష్ఠానం ముఖ్యమంత్రి ఎంపికలో చారిత్రక తప్పిదం చేసినట్టు కనిపిస్తున్నది. రాష్ట్రంలోని మిగతా సీనియర్ నాయకులను కాదని ఓటుకు నోటు కేసులో చిక్కుకున్న రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోపెట్టడం ఆ పార్టీ చేసిన అతి పెద్ద తప్పిదంగా మారింది. కనీసం మంత్రిగా కూడా అనుభవం లేని రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలో ముఖ్యమంత్రిగా ఎలాంటి మార్పులు తీసుకురాకపోగా రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకుల అరెస్టులు, సోషల్ మీడియా వ్యాఖ్యలపై పోలీసు కేసులు ఆ పార్టీ ప్రతిష్ఠను దిగజార్చుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంపై కక్షగట్టి కేసీఆర్, కేటీఆర్ లాంటి నాయకులపై ఉన్న కోపాన్ని తీర్చుకోవడానికి ప్రభుత్వాన్ని వాడుకుంటున్నారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసు కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయాలనే ఆతృతతో ఉన్న రేవంత్‌రెడ్డి ఎంతకైనా దిగజారేందుకు ప్రయత్నిస్తున్నారు. కేటీఆర్ లాంటి నాయకుడిని అరెస్టు చేసి ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలను భయపెట్టాలని చూస్తున్న ఆయన ప్రయత్నాలు ఏ మాత్రం సఫలం కావడం లేదు. ఇవన్నీ కాంగ్రెస్ పరువును దిగజార్చుతున్నాయి. ఒక జాతీయ పార్టీ నేత, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలా దిగజారడం ఇదే మొదటిసారి కావచ్చు. ఇలాగే తన వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ వైషమ్యాల కోసం ఇలాగే సమయం వృథా చేస్తే ఆ నష్టం కేవలం కాంగ్రెస్ పార్టీకే కాదు ఈ రాష్ట్ర ప్రజలకు కూడా జరుగుతుంది. ఇక తెలంగాణ ఉద్యమ చిహ్నాలను, రాష్ట్ర సంస్కృతీ సంప్రదాయాలను మార్చే ఉద్దేశంతో ఉన్న ఆయన మొదట రాజముద్రను మార్చాలని ప్రయత్నించి భంగపడ్డారు. తర్వాత టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. ఇలా పేర్లు, చిహ్నాల మార్పులపై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఆయన జాతీయస్థాయిలో బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటాలకు, విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన వైఖరితో జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరువు పల్చనయ్యే అవకాశం ఉన్నది. ఇక, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు విషయంలోనూ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారు. ఇప్పటివరకు రుణమాఫీ పూర్తికాలేదు. దానికోసం ఆశగా ఎదురు చూసిన రైతులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తామని స్పష్టం చేశారు. ఇలా హామీలు ఇచ్చి అమలు చేయలేకపోతే రేవంత్‌రెడ్డి మాత్రమే వ్యక్తిగతంగా బాధ్యుడు కాదు, ఆ పార్టీ జాతీయ నాయకత్వం కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. లేదంటే తెలంగాణలోనే కాదు, మరే రాష్ట్రంలోనూ ప్రజలు ఆ పార్టీని నమ్మరు. అంతెందుకు మహారాష్ట్రలో కాంగ్రెస్ హామీలను ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణలో అమలు చేయని హామీలు తమకెందుకని అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారు. హామీల అమలుపై కంటే కక్ష రాజకీయాలపై దృష్టిపెడితే ఫలితాలు ఇలాగే ఉంటాయని గ్రహించిన ఆ పార్టీ మహారాష్ట్రలో కర్ణాటక, తెలంగాణ హామీల మాట ఎత్తొద్దని నాయకులకు నిర్దేశించింది. చివరికి కాంగ్రెస్ పార్టీ జరిపిన విజయోత్సవాలకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రావడానికి సుముఖత చూపలేదంటే రేవంత్ సారథ్యంలోని ఆ పార్టీ ఏ మేరకు విజయం సాధించిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది కాలంలో అసలు తెలంగాణలో కనిపించదగిన మార్పేమీ రేవంత్‌రెడ్డి తీసుకురాలేకపోయారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ఆయన ఏడాది గడుస్తున్నా ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఏదైనా జాతీయ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే మిగతా రాష్ట్రాల్లోనూ చెప్పుకొని ప్రచారం చేసుకుంటుంది. కానీ, తెలంగాణ విషయంలో మాత్రం ఆ పార్టీ జాతీయ నాయకత్వం చెప్పుకోవడానికి సంకోచిస్తున్నది. మామూలుగా కాంగ్రెస్‌కు ముఖ్యమంత్రులను మార్చే అలవాటు ఉన్నది. కానీ, ఎదురుచూసి నిర్ణయం తీసుకుందామన్న ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి రేవంత్ దూకుడు మనస్తత్వం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. అధిష్ఠానం సూచనలను తెలంగాణ పాలకులు ఏ మాత్రం పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. మిగతా నాయకులతో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల ఆయనపై అధిష్ఠానం గతంలో సీరియస్ అయిన విషయం అందరికీ తెలిసిందే. రూ.15 వేల రైతు భరోసాపై వెనక్కి తగ్గడంపై క్యాబినెట్ సహచరుల సూచనలను ఆయన పట్టించుకున్నట్టు కనిపించలేదు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పుకొంటున్న రేవంత్‌రెడ్డికి ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాలకు ప్రజల మద్దతు విశేష స్థాయిలో ఎందుకు ఉంటుందన్న విషయాన్ని గ్రహించడం లేదు. లగచర్ల సహా ప్రతిపక్షాలు చేసే ఏ పోరాటాలకైనా ప్రజలు భారీగా మద్దతునిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆమె అమలుచేసిన సం క్షేమ పథకాలా? లేదంటే ఆమె విధించిన ఎమర్జెన్సీ నా? అన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచించుకోవాలి. తెలంగాణలో ఎలాగూ విశ్వాసం కోల్పోయింది. ఇప్పటికైనా తెలంగాణలోని నాయకత్వానికి కాంగ్రెస్ అధిష్ఠానం సరైన మార్గ నిర్దేశం చేయకపోతే మిగతా రాష్ట్రాల్లోనూ ఆ పార్టీకి అదే గతి పడు తుంది. ఇందులో అనుమానం లేదు.

## చలి పంజాకు గురికాకుండా



సాధారణంగానే శీతకాలంలో రోగ నిరోధక శక్తి తగ్గితుంది. మరీ ముఖ్యంగా గర్భిణులపై చలి తీవ్ర ప్రభావం చూపుతుంది. జలుబు, దగ్గుతోపాటు కీళ్లు పట్టేయడం, పొడిచర్మం వంటి సమస్యలు వారిని ఇబ్బంది పెడతాయి. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే.. చలికాలంలో గర్భిణులు ఇబ్బంది పడకుండా ఉంటారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి వాతావరణం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సిరావడం వల్ల.. ఈ కాలంలో గర్భిణులు నీళ్లు తక్కువగా తాగుతుంటారు. దాంతో డీహైడ్రేషన్ బారిన పడతారు. అయితే, గర్భిణుల్లో డీహైడ్రేషన్ చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. శరీరంలో తగినంతగా నీటి స్థాయిలు లేకపోతే.. ఉమ్మనీరు తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది. ఇది బిడ్డ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పరిస్థితి అలాగే కొనసాగితే.. ముందస్తు డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి.. ఏ కాలమైనా తగిన మోతాదులో నీళ్లు తాగడం మంచిది. ఈ కాలంలో చర్మం పొడిబారడం సహజం. ఇక గర్భిణుల్లో పొట్ట పెరిగేకొద్దీ చర్మం సాగుతూ ఉంటుంది. దాంతో చర్మం పగిలి.. ఆ ప్రదేశంలో దురద పెడుతుంది. చలికాలంలో ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అందుకే.. వైద్యుల సూచన మేరకు ప్రత్యేక క్రీములు, లోషన్లు, నూనెలు రాసుకోవాలి. రోజుకు ఒకటి రెండుసార్లు పొట్ట భాగంలో నెమ్మదిగా మసాజ్ చేసుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవడంతోపాటు చర్మం తేమగా ఉంటుంది. ప్రసవం తర్వాత స్ట్రెచ్‌మార్క్స్ రాకుండా కూడా తోడ్పడుతుంది. చలికాలంలో వేధించే మరో ప్రధాన సమస్య.. కీళ్లనొప్పులు. చలి గాలులకు శరీరంలోని రక్తనాళాలు కుంచించుకుపోయి.. రక్త ప్రసరణ నెమ్మదిస్తుంది. దాంతో కండరాలు, కీళ్లు బిగుసుకుపోతాయి. గర్భిణులను ఈ సమస్య మరింత ఎక్కువగా వేధిస్తుంటుంది. దీనినుంచి బయటపడేందుకు.. వైద్యుల సలహా మేరకు నిపుణుల ఆధ్వర్యంలో 'అరోమా థెరపీ' చేయించుకోవడం మంచిది. లావెండర్, టీ ట్రీ, యూకలిప్టస్ వంటి నూనెలతో శరీరాన్ని సున్నితంగా మసాజ్ చేయించుకోవాలి. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది. శారీరక నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.

## ఫ్యాషన్ రంగవల్లిక బంజారా అల్లిక







దుస్తులంటే నాగరికత. ఆ దుస్తులే అస్తిత్వ పతాకలు. రంగులే అభిరుచుల వ్యక్తీకరణ. ఆహార్యమే గుర్తింపు, గౌరవం, వారసత్వం. అవన్నీ కోల్పోతే పరాయీకరణే. రంగురంగుల హంగులు ఉండే వస్త్రశ్రేణితో అలరించిన నిన్నటి తరం బంజారాలు.. కాల ప్రవాహంలో తమ ఆహార్యాన్ని కోల్పోయారు. ఈ నేపథ్యంలో గతించిన వైభవాన్ని తిరిగి తీసుకురావడమే కాదు.. ఆ బంజారాల వస్త్ర సౌందర్యాన్ని ఆధునిక దుస్తులకు ఆపాదిస్తున్నది బంజారా కసూతి సంస్థ. లంబాడీ మహిళలను ఆత్మన్యూనత నుంచి ఆత్మగౌరవం వైపు నడిపిస్తున్నది. తెలంగాణలో లంబాడీలు ఉన్నట్టే.. కర్ణాటకలోనూ ఉన్నారు. వీరిని లంబానీలు అని పిలుస్తారు. ప్రాంతం వేరైనా వీరి కట్టూ, బొట్టూ ఒకేలా ఉంటుంది. విజయపుర ప్రాంతంలో లంబాడీ సామాజిక వర్గానికి చెందినవాళ్లు అధిక సంఖ్యలో ఉంటారు. ఇక్కడి మహిళలు చూపు తిప్పుకోలేనంత అందమైన దుస్తులు, ఆభరణాలను నిండుగా ధరించేవారు. ఒకప్పుడు వీరి ఆహార్యం చూడగానే బంజారాలని గుర్తుపట్టేవాళ్లు. కానీ, ఇప్పుడు తలపై నుంచి జారుతూ ఉండే అద్దాల అంచుల టుక్రీ మెరుపులు లేవు. సంప్రదాయ గాగ్రీ (లెహంగా) కూడా ధరించట్లేదు. కాంక్లీ (రవిక లాంటిది), దాని పైనుంచి వేసుకునే ఆభరణాలు కూడా దాదాపు కనుమరుగయ్యాయి. గాగ్రీ బదులు చీర కట్టుకుంటున్నారు. ఒకప్పుడు వస్త్రధారణ వల్ల ప్రత్యేకంగా కనిపించే ఈ బంజారా బిడ్డలు సాధారణ ప్రజల్లో కలిసిపోయారు. అందరిలా ఉండాలన్న కోరిక వాళ్లకు లేదు. సంప్రదాయ వస్త్రధారణ పట్ల ప్రేమ తప్ప వ్యతిరేకత లేదు. వారసత్వ కళ మీద మమకారమే కానీ ఛీత్కారం లేదు. వారికి లేనిదల్లా ఉపాధే! డబ్బే అన్నిటినీ శాసిస్తున్న ఈ కాలంలో వారి జీవన సౌందర్యం కనుమరుగైపోయింది.

## రాజు ముద్రతో పట్టాదారులకు పాస్‌పుస్తకాల పంపిణీ: చేస్తున్న,తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి ఆగస్టు 2:( ప్రభ మనం న్యూస్ ):** మండల కేంద్రం స్థానిక మండల కేంద్రంలో రాజు ముద్రతో ముద్రించిన భూమి పట్టాదారు పాస్‌పుస్తకాలను లబ్ధిదారులకు తుగ్గలి నాగేంద్ర పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:**

**హక్కుల భద్రత:** భూమి యజమానులకు స్పష్టమైన, అధికారికమైన హక్కులు కల్పించేందుకు ఈ ముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

**పారదర్శకత:** రెవెన్యూ సేవలలో పారదర్శకత పెంచడానికి మరియు రైతులకు భూ సమస్యలు లేకుండా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు అన్ని విధాలుగా సహకరిస్తా ...

### వైసిపి నేత జక్కయ్య

### చర్చి నిర్మాణానికి 20వేల ఆర్థిక సాయం. సన్మానించిన సంఘ పెద్దలు



**మంత్రాలయం ఆగస్టు 2,మనం న్యూస్ ;** గ్రామాల్లో ఉన్న క్రైస్తవులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు, అందిస్తానని, బూదురు గ్రామ వైసీపీ నాయకుడు జక్కయ్య పేర్కొన్నారం. ఆదివారం ఎమ్మిగనూరు మండలం కడిమెట్ల గ్రామంలో నిర్మిస్తున్న క్రీస్తు సంఘం చర్చి నిర్మాణానికి రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సాయం జక్కయ్య అందించారు. ఈ ఆర్థిక సాయం ఆయన మంత్రాలయం మండలం బూదురు గ్రామంలోని తన స్వగృహం నందు పాస్టర్ ప్రసాద్ సంఘ పెద్దలు ప్రకాశం ఈరన్న గోపాల్ చిన్న పెద్ది గిడ్డయ్య జగదీష్ లకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు జక్కయ్యకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. అలాగే కృతజ్ఞతలు తెలిపారు.

# కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని పంచాయతీ కార్మికుడు దుర్మరణం

### హైవే రోడ్డుపై స్పీడ్ బేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆందోళన

### గ్రామంలో ట్రాఫిక్ సిగ్నల్స్ , సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్







**మంత్రాలయం ,ఆగస్టు 2,మనం న్యూస్ ;-** కర్ణాటక ఆర్టీసీ బస్సు ఢీకొని పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెట్నీహళ్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు చెట్నేహల్లి గ్రామానికి చెందిన హరిజన తిక్కయ్య అనే వ్యక్తి సొంత పనులను ముగించుకొని ఇంటికి వెళుతున్నప్పుడు హైవే రోడ్డు దాటుతుండగా మంత్రాలయం నుంచి రాయచూరుకు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు ముందు వెళుతున్న లారీని ఓవర్టేక్ చేయబోయి వేగంగా వచ్చి హరిజన తిక్కయ్యను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హరిజన తిక్కయ్య(67) అక్కడికక్కడే మృతి చెందాడు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు , గ్రామస్తులు ఆరోపించారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హైవే రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని రోడ్డుపై ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు , తాసిల్దార్ రమాదేవి మంత్రాలయం ఎస్సై మల్లికార్జున మాధవరం ఎస్సై విజయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని



ఆందోళన విరమించాలని కుటుంబ సభ్యులకు , గ్రామస్తులకు ఎంత చెప్పిన వినలేదు మాకు న్యాయం జరిగేంత వరకు మేము ఆందోళన విరమించమని చెప్పడంతో కొంతవరకు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో దాదాపు రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సాయంత్రం లోపు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని తాసిల్దార్ రమాదేవి ,సిఐ దస్తగిరి బాబు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి , కుటుంబ సభ్యులకు ఫిర్యాదు మేరకు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గ్రామంలో ట్రాఫిక్ సిగ్నల్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ;- చెట్నెహళ్లి గ్రామం హైవే రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వెంటనే ఏర్పాటు చేయాలని జై భీమ్ మండల అధ్యక్షుడు నరసింహులు, ప్రజా సంఘాల నాయకులు దానియల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కర్ణాటక ఆర్టీసీ బస్సు హరిజన తిక్కయ్య ను వేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. గ్రామం హైవే రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని , ఇలా రోడ్డు ప్రమాదాల ద్వారా చాలామంది మరణించారని , అధికారులు వెంటనే స్పీడ్ బ్రేకర్లు ,ట్రాఫిక్ సిగ్నల్స్ ,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మృతుని కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చూడాలని అధికారులను కుటుంబ సభ్యులు కోరారు.

# అర్ధరాత్రి అరెస్టులు... ప్రజాస్వామ్యానికి అర్ధరాత్రి చీకట్లు!

### వైకాపా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్







**ఆలూరు,ఆగస్టు,02,ప్రభ మనం:** ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టును తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని అర్ధరాత్రి వేళ అరెస్టు చేసిన ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష ప్రజాప్రతినిధులతో వ్యవహరించే తీరు ఇదేనా అని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని అధికార యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోందని ఆమె అన్నారు, ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేయడానికి అర్ధరాత్రి అరెస్టులు, బెదిరింపులు, ఒత్తిళ్లు వంటి చర్యలు అవలంబించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. "ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేను అర్ధరాత్రి అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకుంటోంది? ప్రజల సమస్యలను ప్రశ్నిస్తే ఇదే పరిస్థితి ఎదురవుతుందా? అధికార అహంకారంతో వ్యవహరించే ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని" అని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ప్రజాస్వామ్యంలో విభిన్న స్వరాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, కానీ ప్రస్తుతం ప్రశ్నించే వారిపై ఒత్తిడి తెచ్చే ధోరణి కనిపిస్తోందనే ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలను చట్టపరమైన చర్యల రూపంలో పరిష్కరించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయని ఆమె అన్నారు. అధికారం శాశ్వతం కాదు... ప్రజా తీర్పే శాశ్వతం. అధికారం మదంతో వ్యవహరించే ప్రతి ప్రభుత్వానికి ప్రజలే అంతిమ న్యాయమూర్తులని, అధికార బలం ఎంత ఉన్నా ప్రజా బలం ముందు నిలవదని కురువ శశికళ కృష్ణమోహన్ వ్యాఖ్యానించారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలే తప్ప రాజకీయ ప్రత్యర్థులపై మాత్రమే ఎంపిక చేసుకుని అమలు చేయకూడదని ఆమె డిమాండ్ చేశారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. రాజకీయ కక్షసాధింపులకు తావులేకుండా రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడాలని, ప్రతిపక్షాల పట్ల కక్షపూరిత ధోరణిని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com